విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 01 జూన్ 2025 8 పేజీలు

ఇళ్ల స్థలాల సాధన కోసం..

రేపు రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 2వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నామని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం తిరుపతి సిపిఐ కార్యాలయంలో నగర కార్యవర్గ సమావేశం బండి చలపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పిన చంద్రబాబు హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఇల్లు లేని పేద ప్రజలకు నుండి దరఖాస్తులు సేకరించి ప్రభుత్వ అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం వాటిని పరిశీలన కూడా చేయకపోవడం సూచన యం అన్నారు. రెండవ తేదీన

2లో

లబ్ధిదారుల ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ

- కూటమి ప్రభుత్వం లబ్ధిదారులు హర్షం
- ఎస్టీవీ నగరలో పెన్షన్ పంపిణీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్
- పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాల యం సిబ్బంది వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేస్తున్నా రని, జూన్ 1న ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒక రోజు ముందుగానే అందచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు.

2లో

విపత్తు నిర్వహణపై అధికారులు

ప్రణాళికలు రూపొందించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : విపత్తు నిర్వహణపై అధికారులు ప్రణాళికలు రూపొందించుకుని ఆ దిశగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. భారీ వర్షాలు హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి విపత్తు నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ నుంచి

2లో

భక్తులను రెచ్చగొట్టి వీడియోలు చిత్రీకరించే వారిపై

చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

- భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం సరికాదు
- భక్తుల కోసం టీటీడీ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారు : టీటీడీ అదనపు ఈవో

2లో

బాల కార్మిక వ్యవస్థ చట్టాలను..

పగడ్బందీగా అమలు చేయాలి

పోలీసు, రెవెన్యూ శాఖలో సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.

విశాలాంధ్ర -చిత్తూరు : బాల , కౌమార కార్మిక వ్యవస్థ నిషేధ నియంత్రణచట్టం ను పగడ్బందీగా అమలు కు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.శనివారం సాయంత్రం జిల్లా సచివాల యంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బాల కౌమార కార్మిక వ్యవస్థ నిషేధ నియంత్రణ చట్టం-(1986 సవరణ చట్టం -2016) సమర్థవంతంగా

2లో

రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి) రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మూడు సంవత్సరాలకు ఒకసారి కింద్రిస్థాయి శాఖ నుండి జాతీయస్థాయి కొరకు సిపిఐ మహాసభలు జరగడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ ఏడాది భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకొని శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మోడీ పాలనలో మతోన్మాద మనువాద సిద్ధాంతాలను ప్రజలపై ప్రొద్దుటూరు ఓట్లు దండుకుంటున్నారని విమర్శించారు. అభ్యుదయ భావాలు కలిగిన వారిపై దాడులకు తెగబడుతున్నారని, కార్యకర్తలు రాజకీయ చైతన్యంతో కూడిన సైద్ధాంతిక పోరాటాలకు సిద్ధపడాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, ఎన్.డి.రవి,శివ, కె.వై.రాజా, పద్మనాభ రెడ్డి, రామకృష్ణ, ఉదయ్, డాక్టర్ ఎం.ప్రసాద్, డాక్టర్ బలరాం, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి) శనివారం తిరుపతి ఎస్టీవీ నగరలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నారనీ, అలాగే కొనసాగించాలని తెలిపారు. జిల్లాలో మే నెలకు సంబంధించి జూన్ లో పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను 2,60,379 మంది ఫించన్ దారులకు సుమారు 111.74 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లను జూన్ 1వ తేది ఆదివారం అయినందున ఒక రోజు ముందుగానే ఈరోజు లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను అందజేస్తూ పెన్షన్లు అందిస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల 1వ తేదీన మీ ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ల పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ఎస్టీవీ నగర నందు జయ రామయ్య, వృద్ధాప్య పెన్షన్ రూ.4000, వితంతు పెన్షన్ కింద సుబ్బమ్మ , జమున వారికి రూ.4000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. ముఖ్యమంత్రి పెంచి ఇచ్చిన పెన్షన్లు తమ జీవనోపాధికి ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పలువురు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రటరీ భాస్కర్, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రణాళికలు రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి) సమాచారం అందిన మేరకు అధికారులు పంట కాల్వలు, చప్టాలు, చెక్ డ్యాములు ఎలా ఉన్నాయో పరిశీలించాలన్నారు. కాల్వలు, చెరువు కట్టలు బలహీనంగా ఉన్న వాటిని గుర్తించి బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. అధికంగా వర్షాలు కురిస్తే పట్టణ ప్రాంతాలలోని మురికి కాల్వలోని మురుగు రహదారులపై పొర్లి పారే అవకాశం ఉన్నందున ముందస్తుగా పూడికతీత పనులు చేపట్టాలన్నారు. మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకకుండా ముందుగానే నివారణకు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ అధికారులకు టెలికాన్ఫరెన్స్ అనంతరం తదనుగుణంగా ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలోని తీర ప్రాంత మండలాల్లోని ఆవాస ప్రాంతాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సహాయక చర్యలపై, పునరావాస అంశాలపై ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారిని గుర్తించాలన్నారు. విపత్తు నిర్వహణపై అధికారుల ప్రణాళికలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై ఆయన పలు సూచనలు చేశారు.

పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-కోట: భారత రాజ్యాంగం పౌరలకు కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తాహసిల్దార్ జయజయ రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని తిన్నెలపూడి పంచాయతీ నారుమిట్ట గిరిజన కాలనీలో శనివారం పౌర హక్కు లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపౌరుడు పౌరహక్కులపై అవగాహన కలిగి ఉంటే తమహక్కులకు భంగం కలిగినప్పుడు చట్టప్రకారం చర్యలు తీసుకుని హక్కులను సాధించుకోవచ్చు అన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సంక్షేమ పథకాలు పొందాలన్నారు. ఈకార్యక్రమంలో పి.ఆర్.ఏ.ఈ కిరణ్,ఎం.ఈవో. మస్తానయ్య,వార్డెన్ ఉష,గ్రామస్తులు పాల్గొన్నారు.

చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తుల కోసం టీటీడీ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నా భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం సరికాదని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి అన్నారు. వేసవి సెలవుల కారణంగా తిరుమలలో అధిక రద్దీ నెలకొనడంతో శిలాతోరణం దగ్గర మొదలవుతున్న దర్శన క్యూలైన్లను ఆయన శనివారం పరిశీలించారు. భక్తులకు పంపిణీ చేస్తున్న అన్న, పానీయాలు గురించి వారితో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులందరూ టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై అదనపు ఈవో వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నిన్న ఓ వ్యక్తి దర్శన క్యూలైన్ లో అన్న ప్రసాదాలు అందలేదని నినాదాలు చేసిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆయనను వెంటనే సంప్రదించి ఆరా తీయగా తనకు ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో రద్దీ గురించి అవగాహన లేకపోవడంతో దర్శన సమయం ఆలస్యమవుతున్నదని తాను అసహనంతో నినా దాలు చేసినట్లు ఒప్పుకున్నారు. అయితే క్యూలైన్‌లో అన్న ప్రసాదా లు, పాలు అందిస్తున్నది గమనించి తన తప్పును గ్రహించి మానసిక క్షోభకు గురై, పశ్చాత్తాపంతో తన ప్రవర్తనను క్షమించమని కోరినట్లు కూడా ఆ భక్తుడి తెలియజేశాడని చెప్పారు.టీటీడీ అధికారులు ఎప్పటికప్పుడు క్యూలైన్లను పర్యవేక్షిస్తూ భక్తులకు అందిస్తున్న సదుపాయాలను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. వేసవి సెలవుల నేపథ్యంలో ప్రతిరోజూ ఒక లక్షకు పైగా భక్తులు స్వామివారి దర్శనం కోసం వస్తున్నారని, వారాంతాల్లో ఈ సంఖ్య 1.20 లక్షలు దాటుతోందని చెప్పారు. వీఐపీ బ్రేక్, శ్రీవాణి దర్శనాలను తగ్గించి సాధారణ భక్తులకే దర్శనాల్లో పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రతిరోజూ 60శాతానికి పైగా సర్వ దర్శనానికి విచ్చేసే భక్తులే స్వామివారిని దర్శించుకుంటున్నారని చెప్పారు.సాధారణ రోజులకంటే 10 వేల మందికి భక్తులకు అదనంగా దర్శనమయ్యేందుకు టీటీడీ సిబ్బంది రాత్రింబవళ్లు నిద్ర లేకుండా కష్టపడుతున్నారని తెలియజేశారు. క్యూలైన్లలోని భక్తులకు శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, టీ, కాఫీ, పాలు, మజ్జిగ, స్నాక్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్య విభాగం ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.టీటీడీ సిబ్బంది కృషిని పట్టించుకోకుండా భక్తుల మనోభావాలు దెబ్బతినేలా కొందరు ఇలా ప్రవర్తించడం సరికాదని ఆయన తెలిపారు. కొందరు అనధికారిక వ్యక్తులు దర్శన క్యూలైన్లలో భక్తులను రెచ్చగొడుతూ వీడియోలు చిత్రీకరిస్తున్నారని, అలాంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విపరీత రద్దీ నేపథ్యంలో భక్తులు టీటీడీ అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని సంయమనం పాటిస్తూ స్వామి వారిని దర్శించుకోవాలిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీఓ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పగడ్బందీగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) అమలు కు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం కార్మిక శాఖ ఆధ్వర్యంలోనిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కౌమార కార్మిక వ్యవస్థ చట్టం– 1986 (సవరణ చట్టం 2016) మేరకు సెక్షన్ 3 కింద ఏ వృత్తి లో అయినా ఏ ప్రక్రియలో అయినా 14 సంవత్సరాల లోపు బాలబాలికలచే పని చేయించుకోవడం లేదా పనిలోకి అనుమతించడం పూర్తిగా నిషేధం అన్నారు. సెక్షన్ 3 ఎ కింద 14 సంవత్సరాల వయసు నిండిన 18 సంవత్సరాల వయస్సు పూర్తి కాని కౌమార వయస్సు లో ఉన్న వారి చేత నిర్దేశిత ఏ , బి షెడ్యూల్లో పేర్కొన్న నిషేధిత ప్రమాదకర వృత్తులు ప్రక్రియలో పని చేయించుకోవడం లేక పని లోకి అనుమతించడం పూర్తి గా నిషేధించడం అయిన దని,ఈ సెక్షన్ల లను ఉల్లంఘించిన వారికి ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష 20 వేల నుండి 50 వేల వరకు జరిమానా విధించబడుతుందని లేదా శిక్ష జరిమానా రెండు కూడా విధించ బడతాయని చట్టంలో పేర్కొనడం జరిగిందన్నారు.బాల కార్మికుల గురించి ఏదైనా ఫిర్యాదుకై చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ని సంప్రదించవచ్చునన్నారు.ఈ చట్టాన్ని సమర్థవంతం గా అమలు చేయడంలో డివిజన్ స్థాయి లో పోలీసు, రెవిన్యూ శాఖలను సమన్వయం చేసుకొని కార్మిక వ్యవస్థ ముందుకు వెళ్లడం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని తెలిపారు.కార్మిక శాఖ మండల స్థాయిలో పోలీసు, రెవెన్యూ సంబంధిత శాఖలను సమన్వయం చేసుకొని తనిఖీలు నిర్వహణ చేపట్టడం ద్వారా ఇటుక బట్టీలు, మైనింగ్ పరిశ్రమల వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల వద్ద, డైరీ పరిశ్రమలలో ఉన్న బాల కార్మికులను గుర్తించేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. ఈ దిశగా పనిచేయాలన్నారు బడి బయటి పిల్లలను గుర్తించడం తో పాటు వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడమే కాకుండా క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చేలా చొరవ విద్యా శాఖ అధికారులు చొరవ చూపాలన్నారు.ఈ సమావేశం లో భాగంగా కార్మిక శాఖ చే బాల కార్మిక వ్యవస్థ నిషేధ చట్టం నకు సంబంధించి బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని నకు సంబంధించిన అవగాహన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు ఆవిష్కరించారుఈ సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అధికారి ఓంకార్, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వరి,రియల్ ఎడ్యుకేషన్ లిటరసీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

శాసన సభ్యులు చేతుల మీదుగా మెగా జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర – నాయుడుపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో మరియు డాక్టర్. విజయ శాసనసభ్యురాలు, సూళ్లూరు పేట నియోజకవర్గం, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, సహాయ సహకారంతో 10న మంగళవారం ఉదయం 8 గంటల నుంచి తిరుపతి జిల్లా నాయుడుపేట లోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, వెంకటగిరి రోడ్డు, నాయుడుపేట నందు మెగా జాబ్ మేళా నిర్వహి ంచనునారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డా.విజయ శాసనసభ్యురాలు, మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం,శ్రీ సిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, చెన్నైలోని 17 బహుళ జాతీయ కంపెనీలలో 900 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చు కోవాలన్నారు.ఇందులో భాగంగా జిల్లాలోని ఐదవ తరగతి పైన పదవ తరగతి లేదా ఇంటర్మీడి యట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువ కులు ఈ మెగాజాబ్ మేళా ను సద్విని యోగం చేసుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు .ఇంటర్వ్యూ లకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసు కోవలెను మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 09-06-2025. స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు.ఇతర వివరములు కొరకు సంప్రదించండి: 919985056929, 9154449677, 99888 53 335.(కాల్ సెంటర్)ఈ కార్యక్రమంలో డా. ఎం. మధుసూదన్ వర్మ ప్రిన్సిపాల్, గవర్నమెంట్, డిగ్రీ కాలేజ్, నాయుడుపేటలి, శ్రీ. నెలవల్ల సుబ్రహ్మణ్యం ఎక్స్.ఎంపీ, ఎస్ శంకరయ్య, టిడిపి మండల ప్రెసిడెంట్, పెళ్లకూరు, నెలవల్ల రాజేష్ , యువ నాయకులు, టిడిపి నాయుడుపేట,పార్థసారధి,మరియు ఆర్.లోకనాదం, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, శ్రీ. ఎం.చెంచయ్య, కోఆర్డినేటర్, ఏపీ ఎస్ఎస్డిసి, నాయుడుపేట మెగా జాబ్ మేళాకు(ఇంటర్వ్యూలకు) హాజరయ్యే యువతి యువకులకు పైన ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో ఆధార్ ఓటిపి తో ట్రైనీ రిజిస్ట్రేషన్ చేసుకొని మరియు మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వ వలెను.

డాక్టర్ కోటేశ్వరబాబు మానవత్వం

పాత్రికేయుని కుటుంబానికి రూ. పది వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా లెక్కలేనన్ని జీవితాల్లో వెలుగులు నింపిన ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఏపీడబ్ల్యుజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మరోసారి దయాళుడై నిలిచాడు. వార్త దినపత్రిక తొట్టంబేడు మండల సీనియర్ పాత్రికేయులు చిట్టత్తూరు మెహర్ కుమార్ అకస్మికంగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సమాచారం తెలిసే సమయానికి బయట ప్రాంతంలో ఉండడంతో అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారు. దీంతో స్వర్గీయ మెహర్ కుమార్ నివాసానికి పలువురు పాత్రికేయులతో కలిసి కోటేశ్వరబాబు శనివారం వెళ్లారు. మెహర్ మాతృమూర్తిని ఓదార్చి తామంతా మీ బిడ్డలమేనని ఆమెకు ధైర్యాన్నిచ్చారు. కర్మక్రియల నిమిత్తం తనవంతు సాయంగా రూ.పదివేలను ఆర్థిక సాయంగా అందించారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తామం తా ముందుంటామని ఈ సందర్భంగా ఆ తల్లికి మాటిచ్చారు. అనంతరం కోటేశ్వర బాబు మాట్లాడుతూ మంచి హృదయం కలిగిన నిస్వార్థ జర్నలిస్టు మిత్రుడిని కోల్పోవ డం బాధాకరమన్నారు. తన అక్షరాలతో కదలికలు తీసుకొచ్చి ప్రజలకు అండగా నిలిచిన సందర్భాలెన్నో ఉన్నాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్టుగా మెహర్ పలువు రికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎంతో మంది కొత్తగా వృత్తిలోకి వచ్చిన వారికి తన సలహాలు, సూచనలతో అక్షరాలను నేర్పి విలువలతో కూడిన జర్నలిజం చేశారని చెప్పారు. పాత్రికేయుల సంక్షేమం, అభివృద్ధే అజెండాగా శ్రీకాళ హస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే స్ఫూర్తితో ఇవాళ తమవం తుగా ఈ చిరుసాయం అందించామన్నారు. కర్మక్రియలకు సంబం ధించి మరింత సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ పాత్రికేయులు వీసీవెంకటయ్య, యాసీన్, బాలసుబ్రమణ్యం, సహచర పాత్రికేయులు, చాన్ బేగం, జాకీర్ ,హిమ బిందు, సుమన్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె,మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరిం చారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేదీ 29 జులై 2025,ప్రవేశ పరీక్ష తేదీ 13 డిసెంబర్ 2025

విశాలాంధ్ర - తిరుపతి : జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది అని తిరుపతి విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్ర అధినేత,కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.ఈ ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధిస్తే అత్యున్నత ప్రమాణాలతో సీబీఎస్ఈ సిలబస్‌తో ఉచితంగా చదువు, వసతి, భోజనం కల్పిస్తారు అని,రెగ్యులర్ చదువుతో పాటు నీట్, జేఈఈ వంటి జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలకు కూడా శిక్షణ ఇస్తున్నారు అని తెలిపారు. ఈ జవహర్ నవోదయాలు దేశవ్యాప్తంగా 653 ఉన్నాయి,వీటిలో ఏపీలో 15, తెలంగాణలో 9 ఉన్నాయి.ఒక్కో నవోదయ విద్యాలయంలో గరిష్ఠంగా 80 మంది విద్యార్థులకు ఆరో తరగతిలో ప్రవేశం కల్పిస్తారు.2026-2027 విద్యా సంవత్సరంలో అయిదో తరగతి చదువుతున్నవారు జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ (జేఎన్‌వీఎస్‌టీ) రాయడానికి అర్హులు అని తెలిపారు.జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్ష 13 డిసెంబర్ 2025 న, దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేదీ : 29/07/2025 అని తెలిపారు.2025 నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యా సంస్థల నందు శిక్షణ పొందిన 47 మంది విద్యార్థులు సీట్లు సాధించి రికార్డు సృష్టించారు అని తెలిపారు.పరీక్షకు సంబంధించి మరిన్ని వివరాల కొరకు 8688888802 / 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర - చంద్రగిరి: ఒకరోజు ముందుగానే మే 31 తారీఖున ఉదయం 7 గంటలకు జూన్ నెలకి సంబంధించి ఒకటో తారీకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ కార్యక్రమం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ అనంత గుర్రప్పగారి పల్లి లో అధికారులు, తెదేపా శ్రేణులు పంపిణీ చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు ఈ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ చంద్రగిరి మండలం అనంత గుర్రప్ప గారి పల్లిలో ఉత్సాహంగా జరిగింది. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చంద్రగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముండ్లూరి బాలకృష్ణమూర్తి మూర్తి నాయుడు మరియు సచివాల యం సిబ్బంది పాల్గొన్నారు. అలాగే చంద్రగిరి పాతపేట బీడీ కాలనీ లో పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తో కలిసి ఎ.ఎం.సి చైర్మన్ షేక్ గౌస్ బాషా, పిచ్చి నాయుడు పల్లి లో మండల కోశాధికారి హరి ఆయా సచివాలయ పరిధిలో సచివాలయ సిబ్బంది తో కలిసి తెదేపా నాయకులు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జూన్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవ్వ, తాతలకు పింఛన్లు అందించడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

వికలాంగులకు పెన్షన్ అందిస్తున్న గుంటూరు మురళి

విశాలాంధ్ర - పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ,పూతలపట్టు మండలం, పూతలపట్టు గ్రామంలో పేదలకు సేవ కోసమే తెలుగు దేశం ప్రభుత్వం పుట్టింది అని గుంటూరు మురళి పేదలకు సేవ చేయడం కోసమే తెలుగుదేశం ప్రభుత్వం పుట్టిందని దేశం నాయకుడు గుంటూరు మురళి నాయుడు ,కొనియాడారు .ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా 1వ తేదీకి ఒకరోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని గుంటూరు మురళి నాయుడు తెలియజేశారు. ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగా శనివారం ఉదయం ఏడు గంటలకే పూతలపట్టు దళితవాడ పల్లె వీధి, ముస్లిం వీది ,జనపవీధి, బజారు వీధి ,రామ్నాథ్ కాలనీలో ఉంటున్న వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ అందించారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నందు వికలాంగులు వృద్ధులకు ఎక్కువ మొత్తంపెన్షన్ అందించిన ఘనత టిడిపి పార్టీఅనిఆయన కొనియాడారు .ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ కార్యదర్శి వెంకటరమణ ,ఆనగల్లు జయరాం, చరణ్ ,కిట్టు ,ముత్తు, రమేష్ రెడ్డి, గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఆనుగల భాను, ఎస్ విజయ, ఏ .రఘు ,సుబ్రహ్మణ్యం, శారద ,చిలకమ్మ ,గౌరమ్మ, చిన్నక్క, వెంకటరత్నం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యోగాతో ఒత్తిడి దూరం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: యోగాతో ఒత్తిడిని దూరం చేయవచ్చుని శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ నాగార్జునరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎస్సీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. వాకర్స్‌తో కలిసి ఆయన యోగా చేశారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుగుతోందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని చేప ట్టిందన్నారు. చిన్నారులను ఉంచి పెద్దవారి వరకు యోగా చేయాల న్నారు. రోజుకు కనీసం అరగంట పాటు యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత లభిసుందని తెలిపారు. నిత్యజీవితంలో యోగా ఒక భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకురాలు సుజాత, న్యాయవాది రాజేశ్వరరావు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని సన్నిధిలో మధ్యప్రదేశ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర - పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం స్వయం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకంశ్రీ స్వామి వారిని దర్శించుకున్న మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేంద్ర కుమార్ ,వాణి, స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు .ఈ కార్యక్రమంలో సూపర్ డెంట్లుకోదండపాణి ,వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు ,కాణిపాకం ఎస్సై ధరణిధర్ ,చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన జాయింట్ సెక్రెటరీగా కొత్తపల్లి చెంగారెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: నియోజవర్గ పరిధిలో ఉన్న ప్రజలకు సుపరిచితుడు మండలంలోని పార్టీ నాయకులకు కార్యకర్తలకు నిత్యము అండగా ఉండే నేత అందరి ఆప్త మిత్రుడు రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజం పేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికి అత్యంత ఆత్మీయుడు మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన చెంగ రెడ్డి ని వైయస్సార్ రాష్ట్ర యువజన జాయింట్ సెక్రెటరీగా రాష్ట్ర పార్టీ అధిష్ఠానం నియమించడం జరిగింది. ఆయన నియమాకాన్ని స్వాగతిస్తూ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించి అభినంద నలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర పదవిని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలియజేస్తున్నానన్నారు అంతేకాకుండా మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ఆదేశాల మేరకు వారి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీకి మంచి పేరు తీసుకొని వస్తానన్నారు.

పొగాకును వ్యతిరేకిద్దాం

విశాలాంధ్ర-గంగవరం: మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు లహరి పొగాకు వాడకాన్ని వ్యతిరేకిద్దమని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా శనివారం ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పొగ త్రాగడం వలన కలిగే ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించడం మరియు పొగాకు వాడుటను తగ్గించడం లేదా పూర్తిగా మానిపించేందుకు యువతను మరియు సామాన్యులకు ఆరోగ్యకరమైన నిర్ణయాలు తీసుకునేలా అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు కఠినమైన నిబంధనలు అమలు చేయడం, కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఆశలు పాల్గొన్నారు.

సబ్సిడీతో రైతులకు డ్రోన్‌లు

విశాలాంధ్ర-గూడూరు: గత ఐదేళ్ళ వైకాపా పాలనలో రైతులకు ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు కాలేదని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ విమర్శించారు. గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా 80 శాతంతో రాయితీతో రెండు డ్రోన్లను రైతులకు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. రెండు డ్రోన్ల విలువ 19 లక్షలా 86 వేల రూపాయలని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్ళ వైకాపా పాలనలో రైతుకు ఏ ఒక్క పథకం అందలేదన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక రైతుల్లో ధైర్యం వచ్చిందని తెలిపారు.సూపర్ సిక్స్ లో భాగంగా త్వరలో అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందని పేర్కొన్నారు. డ్రోన్ల ద్వారా వ్యవసాయం మరింత సులువు అవుతుందని తెలిపారు. రోజుకు 30 ఎకరాలకు డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు రాజు, శ్రావణి, పులిమి శ్రీనివాసులు, రహీం, బిల్లు చెంచురామయ్య, చిన్న వైఎస్సార్, అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శనివారం వైద్య అధికారి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమనందు గ్రామాల్లో పొగాకు పై ద్వారా వచ్చు అనారోగ్యం గురించి ర్యాలీలో క్యాన్సర్, టీబీ మరియు హృదయ సంబంధ వ్యాధులపై అవగాహన కల్పించడమైనది. పొగాకు ఉత్పత్తి అయినటువంటి సిగరెట్టు, బీడీ, గుట్కా పాన్ పరాగు మొదలైనవి సేవించడం ద్వారా క్యాన్సరు మరియు టిబి మరియు హృదయ సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుంది. కాబట్టి పొగాకు ఉత్పత్తులను అరికట్టాలి పొగాకు సేవించకుండా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశాలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్‌ను పెంచిన ఘనత చంద్రబాబు దే

గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రతి నెలా ఒకటో తేదీన పెంచిన పించన్లు పంపిణీ చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని విఘ్నేశ్వర పురంలో శనివారం పించన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పించన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ క్రమంలో భాగంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పాల్గొని లబ్దిదారులకు పించన్లు అందజేశారు. విఘ్నేశ్వర పురం ప్రాంతానికి చెందిన ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.వీలైనంత త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు పించన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని దివంగత నేత ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. పట్టణ పరిధిలో 5వేలా 365 మందికి, నియోజకవర్గ వ్యాప్తంగా 38 వేలా 500 మందికి ప్రతినెలా పించన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్థానికుల సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రాజు, ఇశ్రాయిల్ కుమార్, ప్రణీత్ యాదవ్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- గూడూరు సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి. శశి కుమార్

విశాలాంధ్ర-గూడూరు: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇళ్ళ స్థలాలను ఇవ్వాలని గూడూరు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ పేర్కొన్నారు. శనివారం గూడూరు రెండో పట్టణంలో జూన్ 2వ తేదీన మండల కార్యాలయాల వద్ద జరిగే ధర్నాకి సంబంధించి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గూడూరు సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు భూమిని ఇవ్వాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు సీపీఐ పోరాటం సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్, ఏ.ఐ.టి.యూ.సి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పొగాకుతో ప్రాణాలకు ముప్పు

విశాలాంధ్ర-గూడూరు: పొగాకుతో ప్రాణాలకు ముప్పు అని గూడూరు ఏరియా ఆసుపత్రి సూపర్ని డెంట్ డాక్టర్ షరీనా పేర్కొన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గూడూరు ఏరియా ఆసుపత్రి నందు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటామన్నారు. పొగ త్రాగుట వలన కలిగే ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్ మోహన, డాక్టర్ ప్రసన్న, సోషల్ వర్కర్ లలిత, హెల్త్ సూపర్వైజర్ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒక రోజు ముందుగానే లబ్దిదారులకు ఇంటింటికి పంపిణి చేశారు. శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం, మండల కేంద్రం నందు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం వృద్ధులు వితంతులు, వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు ఎన్టిఆర్ భరోసా పింఛన్లు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కొత్త పెన్షన్లు 70 వేలు పైచిలుకు జూన్ 12వ తారీకు పైన అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి పాల్గొని లబ్దిదారులకు పెన్షన్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా పార్టీ అధ్యక్షురాలు కృష్ణవేణి, మండలం బి.సి.అధ్యక్షులు మునయ్య, ఏర్పేడు గ్రామ నాయకులు నిరంజన్, సుబ్రహ్మణ్యం రెడ్డి, గోపి, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

విశాలాంధ్ర-తడ: మండల కేంద్రమైన తడ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం శనివారంతో ముగిశాయి. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత పది రోజులపాటు నిర్వహించిన శిక్షణ శిబిరంలో విద్యార్థులకు విద్యతోపాటు వివిధ రకాల విషయాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. శిక్షణ శిబిరంలో పాల్గొన్న పిల్లలకు క్రియేటీవిటి ఆక్టివిటీ పై అవగాహన కల్పించడం తో పాటు విద్యార్థులకు యోగ చిత్రలేఖనం క్రీడల పట్ల అవగాహన కల్పించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగస్త్య ఉపాధ్యాయులు పోలమ్మ నీరజ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తెగపడి రెండు పశువులు మృతి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం వెంకట రాజులకండ్రి గ్రామంలో శనివారం ఉదయం విద్యుత్ తీగలు తెగి పడడంతో విద్యుత్ ఘాతానికి రెండు పశువులు మృతి చెందాయి. వివరాలు ఇలా.. వెంకట రాజులకండ్రిగ ఆదిఅరుంధతి వాడలో నాగయ్య కుమారుడు మునికృష్ణయ్య కుటుంబం నివసిస్తోంది. వీరు పశువులు జీవనాధారంగా బతుకు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో వీరు నివసిస్తున్న ప్రాంతం వద్ద 11 కెవి విద్యుత్ స్తంభానికి పశువులను తాడుతో కట్టేశారు.ఈ క్రమంలో శనివారం ఉదయం 11 కెవి విద్యుత్ వైర్లు తెగి పశువులపై పడడంతో విద్యుత్ ఘాతానికి రెండు పశువులు మృత్యువాత పడ్డాయి.అయితే ప్రతి శనివారం నిర్వహణ పేరుతో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిలిపివేయడం షరా మామూలుగా మారిపోయింది. అయితే శనివారం రోజు అమలు చేస్తున్న విద్యుత్ మెయింటెనెన్స్ లో ప్రధానంగా సబ్ స్టేషన్ల మరమ్మత్తు, విద్యుత్ స్తంభాల వద్ద చెట్లు,విద్యుత్ తీగలు వంటివి పరిశీలించి ఎప్పటికప్పుడు సరి చేయాల్సి ఉంది. అయితే దీనిపై స్థానిక విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం, నిర్లిప్త ధోరణి ప్రదర్శించడంతో తరచూ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. పైగా మధనంబేడు, విఆర్ కండ్రిగ ప్రాంతాలకు జేఎల్‌ఎంలు గాని, లైన్ మాన్ ఎవరూ లేకపోవడంతో పర్యవేక్షణ కొరవడి చివరకు ప్రైవేట్ సిబ్బంది విద్యుత్ లైన్లను చూసే పరిస్థితి ఏర్పడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతోపాటు సత్యవేడులో గత ఏడాదిగా విద్యుత్ ఏఈ పోస్టు భర్తీ కాకపోవడంతో ఇక్కడ విద్యుత్తు అధికారులు సిబ్బంది మధ్య సమన్వయ లోపం తలెత్తడం వల్ల ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు పరిస్థితి మారింది.కాగా విద్యుత్ ఘాతానికి మృతి చెందిన పశువులు విలువ 80 వేల రూపాయలు ఉంటుందని బాధిత రైతు మునికృష్ణయ్య పేర్కొన్నారు. దీనిపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఆదుకోవడంతోపాటు కాలం చెల్లిన విద్యుత్ తీగలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయడంతో పాటు ఇటువంటి సంఘటనలు మళ్ళీ పునరాగం కాకుండా చూడాల్సిన అవసరం ఉన్నట్టు రైతులు కోరుతున్నారు.

వ్యవసాయంలో మార్పులపై రైతులకు అవగాహన

వ్యవసాయ నిపుణుడు సుధాకర్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: వాతావరణ మార్పుల వలన వ్యవసాయంలో పెను మార్పులు చోటు చేసుకోవడంతో రైతులు వ్యవసాయంలో కలుగుతున్న మార్పులు పై అవగాహన కలిగి ఉండాలని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన పంట నిపుణుడు సుధాకర్ పేర్కొన్నారు. మండలంలోని పల్లమాల, పార్లపల్లి రైతు సేవా కేంద్రాలు నందు శనివారం వ్యవసాయ శాఖ అధికారి భారతీ ఆధ్వర్యంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం తిరుపతి, వికసిత్ క్రిషి సంకల్ప అభియాన్, వారు తక్కువ పెట్టుబడి అధిక దిగుబడులు ను సాధించడం ఎలా, వ్యవసాయంలో కొనసాగుతున్న మార్పులు పై రైతులకు అవగాహన కార్యక్రమం సంయుక్తంగా నిర్వహించారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన పంటల నిపుణులు సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలు వాటిపై రైతులకు వివరించారు. వ్యవసాయంలో తక్కువ పెట్టుబడి పెట్టి అధిక దిగుబడులు సాధించడానికి పలు మార్గాలు ఉన్నాయి. వీటిలో ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయం, పందిరి సాగు, మరియు నేరుగా డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తడం వంటివి ఉన్నాయి. యాంత్రీకరణ పద్ధతి రావడంతో కూలీల బెడద తగ్గిందన్నారు. యాంత్రీకరణ వ్యవసాయంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం జాతీయ మెట్ట సేద్య పరిశోధకుడు హైదరాబాద్ శాస్త్రవేత్త సుకుమార్ మాట్లాడుతూ జీవన ఎరువులు (బయోఫర్టిలైజర్స్) అనేది నేల సారాన్ని పెంచడానికి మరియు మొక్కలకు పోషకాలను అందించడానికి ఉపయోగించే సూక్ష్మజీవులను సూచిస్తాయి. ఇవి నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు పర్యావరణానికి సహాయపడటానికి దోహదపడుతుందన్నారు. మొక్కలకు పోషకాలు అందిస్తాయి ఇవి మొక్కలకు అవసరమైన నత్రజని, భాస్వరం మరియు పొటాష్ వంటి పోషకాలను అందిస్తాయి. నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: జీవన ఎరువులు నేలలోని సూక్ష్మజీవుల సంఖ్యను పెంచుతాయి, ఇది నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి జి వేణుగోపాలరావు మాట్లాడుతూ. అధిక మోతాదులో ఎరువుల వాడకం వలన పర్యావరణం మరియు వ్యవసాయానికి హాని కలుగుతుంది. ఇది నేల సారాన్ని తగ్గించి, నీటి కాలుష్యం, మరియు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ప్రకృతి వ్యవసాయంపై రైతుల దృష్టి పెట్టగలిగితేతక్కువ పెట్టుబడితో అధిక లాభాలను చవిచూడొచ్చు అన్నారు. ఈ సీజన్లో రైతులు వ్యవసాయానికి అనుకూలంగా భూసార పరీక్షలు చేయించుకుని వ్యవసాయ అభివృద్ధి వైపు రైతులు వ్యవసాయ అధికారులు సూచనలు మేరకు వ్యవసాయం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి శ్రీమతి శారద పశు వైద్య అధికారి శ్రీమతి అశ్విని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండల వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం బాలాజీ నగర్ లోని ప్రగతి కార్యాలయం నందు అమరావతి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రమణయ్య తల్లి కాయల అంతమ్మ 30వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ రమణయ్య, డాక్టర్ నిర్మలమ్మ సహాయ సహకారాలతో 50 మంది నిరుపేద మహిళలకు చీరలు, వెజిటబుల్ బిర్యాని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రముఖ వైద్యులు అమరావతి హాస్పిటల్ డాక్టర్ రమణయ్య, డాక్టర్ నిర్మల దంపతుల సహకారంతో ప్రగతి సేవా సంస్థ ద్వారా సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని తెలియజేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వైద్య సేవలతోపాటు సామాజిక సేవలో ముందున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కుటుంబ సభ్యులు వాకాటి రామ్మోహన్రావు, శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, మామడూరు రాదయ్య, పయ్యావుల మురళి నాయుడు, కెఆర్ఎం, పిల్లిల్ల శ్రీనివాసులు, కోట వెంకటేశ్వర్లు, ఎం.వెంకటేశ్వర్లు, తుపిలి యశ్వంత్, టీవీ రవి, శ్రీ హరి, కృష్ణారెడ్డి, విజయ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వినియోగానికి దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-సత్యవేడు: ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పొగాకు వినియోగానికి ప్రజలు దూరంగా ఉండాలని సత్యవేడు మండలం దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ కోరారు. శనివారం పొగాకు నిరోధక దినోత్సవం పురస్కరించుకుని పొగాకు వినియోగ అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ పొగాకు సంబంధిత ఉత్పత్తుల యొక్క హానికరమైన ప్రభావాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ పొగాకు నిరోధక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ముఖ్యంగా పొగాకు రహిత జీవన శైలి ప్రయోజనాలను హైలెట్ చేయాలన్న ఉద్దేశమే పొగాకు వ్యతిరేక దినోత్సవం అన్నారు.పొగాకు హానికరమైన ప్రభావం నుండి భవిష్యత్తు తరాలను కూడా రక్షించుకోవాలన్నారు.పొగాకు, ధూమపాన సంబంధిత ఉత్పత్తుల్లో ఏడు వేల కంటే హానికరమైన రసాయనాలు ఉన్నట్టు పరిశోధనలో తేలింది అన్నారు. వీటిలో చాలావరకు క్యాన్సర్ కారకాలని ఆయన వివరించారు.పొగాకు వాడకం వల్ల ఊపిరితిత్తి వ్యాధులు, గుండె వ్యాధులతో పాటు నోరు,గొంతు, అన్నవాహిక, మూత్రసాయాలకు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉందన్నారు. అనంతరం పొగాకు వినియోగానికి దూరంగా ఉండాలని గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో దాసుకుప్పం పీహెచ్సీ ఎంపిహెచ్ఓ సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్ నాగజ్యోతి,పలువురు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రేషన్ బియ్యం పంపిణీ

విశాలాంధ్ర-పూతలపట్టు: ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన రేషన్ బియ్యం పంపిణీ రేపటి నుంచి రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయనుంది .ఈ నేపథ్యంలో రేపు అనగా ఆదివారం 1/06/2025 తేదీన ఉదయం 10 గంటలకు పూతలపట్టు మండల కేంద్రంలో గల రేషన్ దుకాణంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పేదలకు బియ్యం పంపిణీ చేయనున్నారు .అనంతరం ఉదయం 11 గంటలకు తవనంపల్లె మండలం ముత్తర పల్లె గ్రామంలోని రేషన్ షాపులో బియ్యం పంపిణీ చేయనున్నారు. కావున కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తప్పక హాజరు కావాలని కోరుతున్నారు.

బైరెడ్డిపల్లిలో పొగాకు వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మరియు తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పొగాకు వ్యతిరేక దినోత్సవం జరిపినారు. ఈ సందర్భంగా బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయ్ చందర్ మాట్లాడుతూ పొగాకు వల్ల అనేక అనర్థాలు ఏర్పడతాయని, గుండె జబ్బులు ఊపిరితిత్తుల బలహీనత రక్తహీనత హైపర్ టెన్షన్ శరీరంలోని ప్రతి అవయవం పాడైపోతుందని,దీర్ఘకాలిక వ్యాధులైన బిపి షుగర్ పక్షపాతం సంతాన ఉత్పత్తి తగ్గడం ఎముకలలో బలహీనత వివిధ రకాల క్యాన్సర్లు కలుగుతాయని దీనివలన ప్రతి ఒక్కరూ పొగ తాగడం చేయరాదని, బహిరంగ ప్రదేశాలలో పొగ తాగరాదుదని,పొగాకు కు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఇదే సందర్భంగా తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ పొగాకులోని నికోటిన్ అనే పదార్థం వల్ల అనేక శారీరక రుగ్మతలు ఏర్పడుతున్నాయని, పొగాకు పై వచ్చే అసత్య ప్రకటనలు బహిర్గతం చేయడం లాంటిది జరుగుతున్నాయని వీటిని నిషేధించాలని, ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. తీర్థం హెల్త్ ఎడ్యుకేటర్ కాంతమ్మ మాట్లాడుతూ పొగ త్రాగుట వల్ల ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు ప్రజల్లో వాటిల్లుతున్నాయని ఇంట్లో ఒక వ్యక్తి పొగతాగడం వల్ల ఆ ఇంటిలోని వారికి చిన్న పిల్లలకు కూడా వ్యాధులు కలుగుతున్నాయని క్యాన్సర్ వస్తున్నాయని,వీటి కొరకు అవగాహన కల్పించడం కోసం మేమందరం కృషి చేస్తున్నామని, ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమానికి బైరెడ్డిపల్లి మండల డాక్టర్ శాలిని సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్ జిలాని ఫార్మసిస్టు సారామతి, తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ ఎస్ శ్రీదేవి సెక్రటరీ రాజశేఖర్ ఆయాలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-గూడూరు: చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. శనివారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలను సీఎం చంద్రబాబు నాయుడు పొందుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్యం బాగాలేక బాధపడుతున్న లబ్ధిదారునికి రెండు నెలల పెన్షన్లు ఒకేసారి అందజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని ఏ ద్దే వా చేశారు .రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో సిఎం చంద్ర బాబు నాయుడు నడిపిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యరమాపు హేమ కుమార్ రెడ్డి, ఇందుకూరు శ్రీకాంత్ రెడ్డి, కృష్ణయ్య, శ్యామల శ్రీనివాసులు, అంకమ్మ, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

స్విమ్స్‌లో ఎ.పి. మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావుకి సన్మానం

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు శనివారం మధ్యాహ్నం 3 గంటలకు స్విమ్స్ పాత డైరెక్టర్ కార్యాలయం నందు ఎ.పి. మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి.శ్రీహరి రావు ని ఘనంగా సన్మానించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ.. తిరుపతికి చెందిన ప్రముఖ రేడియాలజిస్టు డాక్టర్ డి. శ్రీహరి రావు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ గా నియమితులయ్యారని, రేడియాలజి విభాగం నందు విశిష్ట అనుభవం కలిగిన డాక్టర్ శ్రీహరి రావు మన స్విమ్స్ హాస్పిటల్ నందు కొంత కాలం పనిచేసారని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కౌన్సిల్ సభ్యులలో డాక్టర్ డి. శ్రీహరి రావు ఒకరిగా వుండటం సంతోషదాయకమని, అలాగే డాక్టర్ శ్రీహరి రావు గతంలో ఎ.పి. మెడికల్ వైస్ చైర్మన్ గా కూడా పనిచేశారని, వివిధ వైద్య సంఘాలలో ముఖ్య పాత్ర పోషించారనీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా మరియు ఎ.పి. నర్సింగ్ హోమ్స్ మరియు హాస్పిటల్స్ అసోసియేషన్ కు నాయకత్వం వహించారని ఆయన రాష్ట్ర వ్యాప్తంగా అనేక అవగాహన కార్యక్రమాలు మరియు ఉచిత వైద్య శిభిరాలలో పాల్గొన్నారని. తెలియజేశారు. ఈ సందర్భంగా డా.డి శ్రీహరి రావు మాట్లాడుతూ... వైద్యులకు

సులభతరం కోసం వర్చువల్ పద్ధతిలో సి.ఏం.ఇ, గెస్ట్ లెక్చరర్ వంటి వాటిని త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని, వైద్యుల ప్రత్యేక సదుపాయాల కోసం గ్రీవెన్స్ సెల్ ను, వాట్సాప్ సేవలను త్వరలో అందుబాటులోకి తెస్తామని తెలియజేశారు. వైద్యుల మెడికల్ సర్టిఫికేట్ రెన్యువల్ మరియు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా స్విమ్స్ వైద్యులు డా. శ్రీహరి రావు తో వున్నా సాన్నిహిత్యం గురించి గుర్తుచేసుకున్నారు. అలాగే కోవిడ్ నందు డా. శ్రీహరి రావు స్విమ్స్ కు అందించిన సహకారం మరవలేదని తెలిపారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ గారు డాక్టర్ శ్రీహరి రావు ని శాలువతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డీన్ డా.అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డా.అపర్ణ ఆర్ బిట్లా, మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్, ఆర్.ఎం.ఓ. డా. కోటిరెడ్డి మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతో పేదలకు ఆర్థిక భరోసా

ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర-నాయుడుపేట: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లతో పేదలకు ఆర్థిక భరోసా కలుగుతుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం ఎమ్మెల్యే స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని బీడీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ అభివృద్ధికి బాటలు వేస్తూ, సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నానబాల సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పోట్లపూడి రాజేష్, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నిత్యం కృష్ణారెడ్డి, షేక్ షరీఫ్, నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుప్పిని వేటాడిన వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-కుప్పం: దుప్పిని వేటాడి తుపాకీతో కాల్చి చంపిన ఘటన గుడిపల్లి మండలం మల్లప్ప కొండ అటవీ ప్రాంతంలో చోటుచేసుకొంది. మల్లప్ప కొండ అటవీ ప్రాంతంలో దుప్పిని వేట మాంసం కోసం హతమార్చిన వ్యక్తి ని అరెస్ట్ చేసినట్లు కుప్పం ఎఫ్ఆర్ఓ జయశంకర్ తెలిపారు. కుప్పం అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఎఫ్ఆర్ఓ జయశంకర్ మాకు అందిన సమాచారం మేరకు మల్లప్ప కొండ అటవీ ప్రాంతంలో దాడులు నిర్వహించాం అని కుప్పం మండలానికి చెందిన కనకరాజు దుప్పిని తుపాకీతో కాల్చి హతమార్చాడు అని నిర్ధారించుకొని కనకరాజును అరెస్టు చేసి అతనివద్ద నుండి నాటు తుపాకి స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడి వద్ద నుండి ఓ ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసాం అని తెలిపారు. వన్య ప్రాణులను వేటాడటం చట్టరీత్యా నేరం అని, ఒకవేళ వన్య ప్రాణులను వేటాడినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని ఆర్కే విభిపేట పి హేమాద్రి రెడ్డికి రెండు లక్షల రూపాయలు ప్రభుత్వ విప్పు జీడి నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.థామస్ చేతుల మీదుగా శనివారం చెక్కును అందజేశారు. చిత్తూరు పార్లమెంటు రైతు అధ్యక్షులు నగలపాటి నాగేశ్వర రాజు మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎందుకు సహకరించిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకి, శాసనసభ్యులు డాక్టర్ థామస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ టిడిపి అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, కార్వేటినగరం ధర్మరాజుల గుడి ఆలయ అధ్యక్షులు రవి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, చంద్రమౌళి రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీవోను సన్మానించిన కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి ఎంపీడీవో కేవీ కోటేశ్వరరావు శనివారం రిటైర్డ్ అవుతున్న సందర్భంగా వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ కోటేశ్వరావు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజ కవర్గంలోని అన్ని మండలాల్లో ఉపాధ్యాయుడిగా తదుపరి సూపర్ నిండుగా విధులు నిర్వహించి నీతి నిజాయితీలకు మారుపేరుగా నిలిచారని సమాజంలో ఇలాంటి అధికారులు ఉంటారని వీరిని ఆదర్శంగా పూర్తిగా చూసుకొని మిగిలిన అధికారులు పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు స్థానిక సీఐ ఏ.వెంకటరమణ ఎస్సై సుబ్బారావు పాల్గొన్నారు.

తిరుపతి ఎమ్మెల్యే నాలుగు లక్షల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరులో కైలాస దామం నిర్మాణానికి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నాలుగు లక్షల రూపా యలు విరాళం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను తిరుపతి ఎమ్మెల్యే గా ఉన్న చిత్తూరు ప్రజల అభివృద్ధి కొరకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో చిత్తూరు జనసేన ఇన్చార్జ్ ఆరణి శివకుమార్ లైన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ చిత్తూరు ఆర్యవైశ్య సంఘం సభ్యులు చల్లూరు ద్వారకనాథ్, ఆరూరు రామమూర్తి చిలంకూరు వెంకటేష్ ఓఆర్ నాగేంద్ర, శ్రీనివాసమూర్తి బైసాని చంద్రశేఖర రావు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుని కుమార్తె మృతి బాధాకరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టీడీపీ నాయకులు రవిచంద్ర కుమార్తె మృతి బాధాకరమని టీడీపీ తొట్టంబేడు మాజీ మండలాధ్యక్షుడు గాలి మురళినాయుడు అన్నారు. టీడీపీ నాయకులు రవిచంద్ర కుమార్తె మండలంలోని కొణతనేరి పంచాయతీ గుర్రప్పనాయుడుకండ్రిగలో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న గాలి మురళినాయుడు అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రవిచంద్ర కుమార్తె పుట్టుకతో వికలాంగురాలుగా ఉండడంతో మధ్యలో ఫిట్స్ వ్యాధి సోకడంతో, గత కొద్ది సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతుండేది. శనివారం ఉదయం 6 గంటలకు మృతి చెందింది. అనంతరం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు చరవాణి ద్వారా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుప్పయ్య, కిలారి వివేక్ చౌదరి బాబు, జనార్ధన, సుబ్రహ్మణ్యం తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

లేబర్ ఆఫీసర్‌గా మధుబాబు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు లేబర్ ఆఫీసర్‌గా మధుబాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పుంగనూరులో పనిచేసిన ఆయన పుత్తూరులో చైల్డ్ లేబర్ నిర్మూలన కోసం కృషి చేస్తా మన్నారు. కార్మిక చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్మికులు అందరూ జీవిత పాలసీ వేసుకోవాలని సూచించారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షలు, అంగన్వాడీ వైకల్యం చెందితే 2 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా నటుడు కృష్ణ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రముఖ నటుడు, సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు చిత్తూరులో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కృష్ణ, మహేష్ బాబు అభిమానులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అభిమానుల సంఘం నాయకులు కేపీ శ్రీధర్, కొంబు, రావూరి రవి నేతృత్వంలో పలు చోట్ల అన్నదానం, కేక్ కటింగ్ లు చేపట్టారు. నగరంలోని గంగన పల్లి సమీపంలో గల వృద్ధాశ్రమంలో కృష్ణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులకు, వృద్ధులకు పంచి పెట్టారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు మాట్లాడుతూ తెలుగు సినిమా రంగాన్ని దేశ స్థాయిలో చేర్చిన ఘనత దివంగత కృష్ణ కే దక్కిందని కొనియాడారు. కార్యక్రమంలో కృష్ణ అభిమానులు ప్రతాప్, నాని, దీన, మోహన్, ప్రేమ్, శరవణ పాల్గొన్నారు.

వైయస్సార్సీపి సీనియర్ నాయకుడి మృతికి సంతాపం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం గొల్లచీమనపల్లి గ్రామపంచాయతీ గడ్డిండ్లు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీవీ మొగిలప్ప గౌండర్ (63) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన వైయస్సార్సీపి ఎంపీటీసీ సభ్యులు టీవీ రెడ్డప్ప గౌండర్ యొక్క అన్న. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మగసాల కృష్ణమూర్తి రాష్ట్ర ఎంపీపీ సంఘం అధ్యక్షులు మగసాల రెడ్డప్ప వైఎస్ఆర్సిపి యువ నాయకుడు ఎం.రాజు వారి కుటుంబాన్ని పరామర్శించి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఎంపిటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టిఆర్ భరోసా పెన్షన్ పంపిణి



విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం పంచాయతీ వడిండ్లులో ఒక రోజు ముందు గానే ఎన్టిఆర్ భరోసా పెన్షన్ ను 4000 చొప్పున అర్హులైన లబ్ధిదారులకు ఎంపీడీవో టి.చంద్రమౌళి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం ఒక రోజు ముందుగానే ఇవ్వడం వల్ల సిఎం చంద్రబాబు నాయుడికి పెన్షన్ దారులు కృతజ్ఞతలు తెలియజేశారన్నారు. ఇవోపిఆర్డి నాగరత్నమ్మ, చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ సందని, విఆర్వో తేజ పలువురు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగి తొలగింపుపై పాలకపక్షం ఆగ్రహం

విశాలాంధ్ర-పుత్తూరు: గత 18 ఏళ్లుగా మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా సేవలందించిన జయంతి తొలగింపుపై శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పాలకపక్షం ఆగ్రహం వక్తం చేసింది. చైర్మన్ హరి అధ్యక్షతన సమావేశం ప్రారంభం కాగానే 24వ వార్డు కౌన్సిలర్ ఏకాంబరం మాట్లాడుతూ ఎలాంటి తప్పు చేయని మహిళా ఉద్యోగి జయంతి తొలగింపు సరికాదని, వెంటనే ఆమెను విధుల్లోకి తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు జయప్రకాష్ చిట్టి శంకర్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన రోజాతో కలిసి తీసుకున్న ఫోటోలను కారణంగా చూపి 18 ఏళ్లుగా సేవలందిస్తున్న చిరుద్యోగిని తొలగించడం అన్యాయం అన్నారు. ఉద్యోగరీత్యా ఎవరైనా ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి పనిచేయడం వారి బాధ్యతని, దానికి రాజకీయ రంగు పులిమి కక్షసాధింపులకు దిగడం సరికాదన్నారు. టీడీపీ హయాంలో ఎంతో మంది ఆర్పీలను నియమించారని, అయితే వైయస్సార్సీపి అధికారం చేపట్టినా ఏఒక్కరినీ తొలగించలేదని గుర్తు చేశారు. అసలు ఆమెపై ఎవరు ఫిర్యాదు చేశారు? ఎవరు తొలగించమని మీకు ఆదేశాలిచ్చారో సమాధానం చెప్పాలని కమిషనర్ మంజునాథ్ గౌడను నిలదీశారు. ఇలాంటి కక్షసాధింపు రాజకీయాలు మంచిది కాదని హెచ్చరించారు. మరో విభాగంలో పని చేయమన్నాం రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జయంతిపై పిర్యాదులు వచ్చాయని, దీంతో నాన్ పిహెచ్ వర్కర్‌గా పని చేయాల్సిందిగా ఆమెను ఆదేశించానని, దానికి ఆమె నిరాకరించారని కమిషనర్ ఇచ్చిన సమాధానంపై కౌన్సిల్ సభ్యులు మండిపడ్డారు. మీరు చెప్పేదానిలో వాస్తవాలు లేదని, ఆమెను పిలిచి మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి తేల్చి చెప్పారు. మొత్తం మీద ఐదు అంశాలను మాత్రమే ఆమోదిస్తున్నట్లు చైర్మన్ హరి ప్రకటించడంతో సమావేశం ముగిసింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీ మంజునాథ్ గౌడ్ మున్సిపల్ అధికారు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులలో రేషన్ తీసుకోండి

విశాలాంధ్ర-చౌడేపల్లి: నేటి నుండి మీ ప్రాంతం లో గల రేషన్ షాపుల్లో రేషన్ బియ్యం తీసుకోవాలని, మండలం లోని వివిధ పౌరసరఫరా కేంద్రాలను తాహాశిల్దార్ హనుమంతు తమ సిబ్బంది తో కలిసి రేషన్ షాపులను తనిఖీ చేశారు,అందులో భాగంగా ఎవరు కూడా తూకాలలో తేడాలు రాకూడదని, ఎక్కడ కూడా ఉచిత బియ్యంకు డబ్బులు వసూలు చేయకూడదని, అనుమానం వస్తే ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తనిఖీలు చేపడతామని, ఎక్కడైనా స్టాక్ తేడాలు ఉంటే చర్యలు తప్పవని రేషన్ డీలర్లను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాశిల్దార్ నందిని, రెవిన్యు ఇన్స్పెక్టర్ భారతి, గ్రామ రెవిన్యూ అధికారులు, రెవిన్యూ సహాయకులు పాల్గొన్నారు.

బొలేరో వాహనం బోల్తా - ఒకరికి గాయాలు

విశాలాంధ్ర - చౌడేపల్లి : టమోటా లోడ్డుతో వెళ్తున్న బొలేరో వాహనం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన శనివారం పెద్దపంజాణి మండలం బెరబల్లి క్రాస్ వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. చౌడేపల్లె నుంచి పలమనేరు మార్కెట్‌కు టమోటాలను తరలిస్తున్న బొలేరా వాహనం బెరబల్లి క్రాస్ సమీపంలోకి రాగానే అదుపుతప్పింది. ఈ ప్రమాదంలో బొలేరా వాహనం బోల్తా పడటంతో డ్రైవర్ బాలాజి గాయపడ్డాడు. గమనించిన స్థానికులు 108 సహాయంతో పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దక్షిణ కాళీ వారాహి శక్తి పీఠం అమ్మవారికి పంచమి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు సమీపంలో ఉన్న పరమేశ్వర మంగళం నగిరి మధ్యలో శ్రీ దక్షిణ కాళీ వారాహి శక్తిపీఠంలో ఈ రోజు చైర్మన్ మోహనమ్మ వారి ఆధ్వర్యంలో పంచమి ప్రత్యేక పూజలను హోమాలతో నిర్వహించి విశేషాలం కారంతో వారాహి మరియు కాళికాదేవి విశేషాలంకారంతో నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ వచ్చు భక్తులకు ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదానము మరియు అన్నదానాన్ని ప్రతి పౌర్ణమి అమావాస్యలకి విశేషంగా నిర్వహిస్తున్నామని, వారాహి ఆ అమ్మవారి అనుగ్రహం కోరిన కోరికలు కష్టాలు తీరడంతో భక్తులు వారి మొక్కులను తీర్చుకోవడానికి రావడం చాలా విశేషతరంగా ఉంటుంది అని టెంపుల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ వెంకటేశ్వర్లు మరియు టెంపుల్ కార్యదర్శి హరి తెలియజేశారు.

విద్యార్థులు వ్యాసరచన, చిత్రలేఖనంపై నైపుణ్యతను పెంపొందించుకోవాలి



విశాలాంధ్ర-తిరుపతి రూరల్: విద్యార్థులు విద్యతోపాటు వ్యాసరచన, (డ్రాయింగ్) చిత్రలేఖనంపై నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఎన్ సిసి గ్రూప్ కమాండెంట్ కెప్టెన్ రాజగోపాల్ జగదీష్ ఆత్రే అన్నారు. శనివారం వెరిటాస్ సైనిక స్కూల్ ఆవరణంలో ఎన్సీసీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా క్యాడెట్లకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజేతలైన ఎన్సిసి క్యాడెట్లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ పర్యవేక్షకులు పి.సురేష్ కుమార్, క్యాంపు పర్యవేక్షకులు కే గుణశేఖర్, శ్రీనివాసులు, రాజశేఖర్, ఏ ఎన్ ఓ లు, ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన రేషన్ షాపు డీలర్లు

విశాలాంధ్ర-పలమనేరు: నియోజక వర్గంలోని పలు మండలాలకు చెందిన రేషన్ డీలర్లు పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని శనివారం ఘనంగా సన్మానించారు. రేపటి నుంచి రేషన్ దుకాణాలలో డీలర్ల ద్వారానే నిత్యావసర సరుకుల పంపిణీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని హర్షిస్తూ పలమనేరు రూరల్, గంగవరం, పెద్దపంజాణి, బైరెడ్డి పల్లి మండలంలోని డీలర్లు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ ను కట్ చేసి సంభరాలు చేసుకున్నారు. ఎండియు, (మొబైల్ డిస్పెన్సరి యూనిట్) వాహనాలను తొలగించి రేషన్ సరుకుల పంపిణిని డీలర్లు చేపట్టే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామమని కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నినాదాలు చేసారు. ప్రజలకు ఏమాత్రం ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా నిత్యావసరాల పంపిణీ చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘ నాయకులు విశ్వనాథ రెడ్డి, మునిరత్నం, వినోద్, మోహన్ రామిరెడ్డి,బసవరాజు, నరసింహ రెడ్డి, రవిస్వామి, ప్రకాష్, గంగిరెడ్డి తదితరులున్నారు.

3 నుండి బంగారమ్మ జాతర

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా బంగారమ్మ కాలనీలో వెలసిన బంరమ్మ అమ్మవారికి ఈ నెల 3, 4వ తేదీలలో జాతర నిర్వహించనున్నట్లు ఈవో బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. 3న ఉదయం బంగారమ్మకు అభిషేకం, 7గంటలకు గరికెపూజ, అంబళ్లు, 10గంటలకు మైలుముగ్గు, మధ్యాహ్నం 2 గంటలకు పోతురాజు ముగ్గు, సాయంత్రం 4గంటలకు పొంగళ్లు, 4వ తేదీ ఉదయం 6గంటలకు ప్రత్యేక అభిషేకం, సాయంత్రం 4గంటలకు కుంభం, 6గంటలకు అమ్మవారి ఊరేగింపు, నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. అమ్మవారిని భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకోవాలన్నారు.

ఆధార్ కేంద్రాలను సక్రమంగా పనిచేయడం లేదు

విశాలాంధ్ర-వెంకటగిరి: తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపల్ 14 వ వార్డు కౌన్సిలర్ మరియు వెంకటగిరి నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి. పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య అను నేను, వెంకటగిరి నియోజక వర్గ వై. యస్. ఆర్. సి. పి. పార్టీ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు నేను వెంకటగిరి మున్సిపాలిటి పరిధిలో గల ఆధార్ నమోదు కేంద్రలను సందర్శించడం జరిగినది. వెంకటగిరి పరిధీలో 20 పంచాయితీలు ఉన్నాయి. అయితే వెంకటగిరి లో సాలి కాలనీ సచివాలయం, ఎన్.జి.ఓ. కాలనీ సచివాలయం, పీర్లవీపేట సచివాలయం లలో వున్నాయి. కానీ అవి గత 6నెలలు గా పనిచేయడం లేదు. వెంకటగిరి 25 వార్డులకు మరియు వెంకటగిరి పరిధీలో 20 పంచాయితీలు కు ఇప్పుడు పనిచేసే ఆధార్ నమోదు కేంద్రం ఎమ్. డి. ఓ. ఆఫీసు నందు మాత్రమే ఉండి. కానీ అ ధార్ నమోదు కేంద్రం ఎప్పుడు ఓపెన్ చేస్తారో, అసలు వస్తారో లేదో కూడా తెలియని పరిస్థితి , ప్రజలు ఎవరిని ఆడగాలో కూడా తెలియటం లేదు, ప్రస్తుతం రేషన్ కార్డు నమోదు చేసుకొనుటకు ఆధార్ కార్డు కి మొబైలు నెంబర్ లింకు మరియు అడ్రసు మార్పులు, కొత్త ఆధార్ నమోదు, మరియు బయో-మెట్రిక్ అప్డేట్ లు చేసుకోవడాని ఆధార్ కేంద్రం దగ్గర పడిగాపులు పడుతున్నారు. ఎవరిని ఆడగాలో కూడా ప్రజలకు అర్థంకాక నానా అవస్థాలు పడుతున్నారు. ఆధార్ సెంటర్ లకు రోజుల తరబడి తిరుగుతున్న కూడా పని జరగడం లేదు. ఈ విషయం గురించి ఎమ్. డి. ఓ. మరియు మున్సిపల్ కమిషనర్ తగు చర్యలు తీసుకొన ప్రజలకు ఆధార్ సేవలు సులభతరం చేయవలసినదిగా కోరుతున్నాను. వెంకటగిరి కాశిపేట సెంటర్ బోసుబొమ్మ ఎదురుగా ఉన్న కలుజు కలువ సైడ్ వాల్ పూర్తిగా దెబ్బతిని లేకుండా పోయినది. అందువలన వాహనాలు టర్నింగ్ లో అదుపు తప్పి కాలువలో పడుతున్నాయి, ప్రమాదాలు కి కారణం అవుతున్నది.

పూతలపట్టులో 4న వెన్నుపోటు దినోత్సవం

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ చిత్తూరు జిల్లా పూతలపట్టు నియో జకవర్గం నందు జూన్ 4వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు జరగబోవు ఎన్నుపూట దినోత్సవ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని .డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. జూన్ 4వ తేదీనుండి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమానికి విజయవంతం చేయాలని మండల కన్వీనర్ పాలేరు రామచంద్ర రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ ఎం బి కుమార్ రాజా, వైస్ ఎంపీపీ శిరీష రెడ్డి, పూతలపట్టు నియోజకవర్గం శాసనసభలు డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు.

ఒక్కరోజు ముందే పింఛన్లు పంపిణీ చేసిన కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి పట్టణములోని 10వ వార్డ్, మనులాలపేట నందు ఒక్కరోజు ముందుగానే పెన్షన్ల పంపిణి చేసిన శాసనసభ్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుఆదేశాల మేరకు వెంకటగిరి పట్టణంలో 10వ వార్డ్ మనులాలపేట నందు ఉదయం 7.00 గంటలకే పింఛను లబ్ధిదారులకు స్వయంగా తానే వెళ్లి పెన్షన్లు ఒక్కరోజు ముందుగానే పంపిణి చేసిన వెంకటగిరి శాసనసభ్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ.

గిరిజన హక్కుల కొరకు పోరాడాలి

విశాలాంధ్ర-బుచ్చి నాయుడు కండ్రిగ: గిరిజన హక్కుల కోసం పోరాడి చట్టాలు గురించి తెలుసుకోవడం గిరిజనుల ప్రాథమిక హక్కు అంటూ రెవిన్యూ ఇన్స్పెక్టర్ మించల నల్లయ్య పేర్కొన్నారు. మండలంలోని పల్లమాల పంచాయతీ పరిధిలోని పచ్చాలమ్మ గిరిజన కాలని లో శనివారం సివిల్ రైట్స్ డే సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెవిన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సివిల్ రైట్స్ డే అనేది ప్రజల హక్కులు మరియు స్వేచ్ఛ కోసం పోరాడే ఉద్యమం అన్నారు. ఇందులో భాగంగా గిరిజనులు వారి సమస్యలను ఏ కరువు పెట్టుకున్నారు. కాలనిలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి, ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, కొత్తపాలెం రెవిన్యూ సంబంధించిన భూ నష్టపరిహారం ఇవ్వలేదని మొరపెట్టుకున్నారు, వాతావరణ పరిస్థితులను అనుసరించి వచ్చే డయేరియా వ్యాధులకు సంబంధించి మందులు,మాస్క్ లు ఇవ్వాలన్నారు. వ్యాధుల పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ద్వారా అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలన్నారు.స్థానిక పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు కొరకు పాఠశాల వద్ద బస్ స్టాపింగ్ ఏర్పాటు చేయాలన్నారు,ఈ సమావేశంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు రవి వెలుగు ఏపిఎం మునెయ్య సి.సి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అట్టహాసంగా వెంకటరత్నం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పలమనేరు : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి వెంకటరత్నం పుట్టినరోజు వేడుకలను కొలమాసన పల్లి పంచాయతీ టీడీపీ నాయ కులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చెల్వారాయస్వామి ఆలయంలో పూజలు చేసి, అనంతరం భారీ కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు సెల్వరాజు, హేమసుందరం, మాజీ ఎంపీటీసీ మంజులమ్మ, సెల్వరాజు, షరీఫ్, మని, యువ నాయకులు వినోద్, వెంకటేష్, సునీల్,దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లిలో మానవ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీ సల్లాపురమ్మ గుడి ఆవరణలో రెవెన్యూ అధికారులు మండల పోలీసు అధికారుల సమక్షంలో మానవ హక్కుల దినోత్సవం జరపడం జరిగినది. ఈ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ మరియు విఆర్ఓ రాజేష్ ఆర్ఐ సునీత పోలీసు శాఖ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పరశు రాయుడు ఏఎస్ఐ పి.మోహన్ మరియు టీ.త్యాగరాజన్ మరియు ఎస్సీ దళిత నాయకులు బిట సుబ్రహ్మణ్యం సర్పంచ్ వెంకటేష్ ప్రసంగించడం జరిగినది. డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం పౌరహక్కుల శాఖ మొదటి వరుసలో పనిచేస్తున్నదని, ఎటువంటి సమస్యలు అయినా నిర్భయంగా తెలియజేసినట్లయితే పరిష్కారిస్తామని తెలిపారు. వీఆర్వో రాజేష్ ప్రసంగిస్తూ సమస్యల గురించి నిర్భయంగా తెలిపినట్లైతే వెంటనే చర్యలు తీసుకుంటామని రాతపూరం పూర్వకంగా కూడా సమస్యలను వివరించవచ్చని ఆయన తెలియజేశారు. సబ్ ఇన్స్పెక్టర్ పరుశురాయుడు ప్రసంగిస్తూ దళితుల కొరకు అనేక చట్టాలు ఉన్నాయని వాటిని తెలుసుకొని వినియోగించుకోవాలని, దళితులు దినదిన అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. దళిత నాయకుడు బివో సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ బ్యాంకులలో తమకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వడం లేదని,బ్యాంకు రుణాల కొరకు వెళ్లినటువంటి తమతో బ్యాంకు మేనేజర్లు విచక్షణారహితంగా ప్రవర్తిస్తున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలన్నారు. సర్పంచ్ వెంకటేష్ ప్రసంగిస్తూ 100 శాతం వికలాంగుడు అయినటువంటి కొమ్మొళ్ల వెంకటేష్ కు 6000 రూపాయలు పెన్షన్ వస్తున్నదని అది కాస్త 15000 వరకు ఇవ్వాలని రెవిన్యూ వారికి విన్నవించుకున్నారు, ఈ కార్యక్రమానికి దళిత నాయకులు రాము జగదీష్ టీ రెడ్డమ్మ కొమ్మొళ్ల సుబ్బరత్న మహిళలు మండల ప్రజలు పాల్గొన్నారు.

5న పర్యావరణ దినోత్సవం

- జిల్లా వ్యాప్తంగా 5 లక్షల మొక్కలు నాటాలి
- మొక్కల పెంపకంపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ నుంచి కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మొక్కల పెంపకం పై జిల్లా అటవీశాఖ అధికారి వివేక్, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, డిపిఓ సుశీలదేవి సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ హరితాంధ్రప్రదేశ్ "వనం మనం" కార్యక్ర మంలో భాగంగా జూన్ 5 వ తేదీన నిర్వహించ నున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం లో మొక్కలు నాటే మెగా కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఈ సంవత్సరం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం ప్రపంచీకరణ అనే థీమ్ తో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమానికి ముందుగా జిల్లాలోని అన్ని మండలాలు మున్సిపాలిటీ పరిధిలో మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణకు చాలా అవసరమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ భూములలో రోడ్లకు ఇరు వైపుల మొక్కలు నాటడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఏపీడీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తమ పరిధిలో ఉన్న మండల గ్రామస్థాయిలో వివిధ రకాల మొక్కల పంపిణీకి సంబంధించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. తోటల పెంపకంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు అధికారులు సమన్వయం చూసుకోవాలని తెలిపారు. చంద్రగిరి నియోజ కవర్గం సంబంధించి చిన్నగొట్టికల్లు, ఎర్రవారిపాలెం మండలంలో ఏనుగుల సంచారం ఎక్కువగా ఉంటుందని, అక్కడ నిమ్మకాయల తోటల పెంపకం ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగం కావచ్చు అని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

పుల్లయ్య సేవలు మరువలేనివి

జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : సమాచార శాఖలో వివిధ హోదాలలో పని చేసి ఎ.వి సూపర్వైజర్‌గా శనివారం పదవీ విరమణ చేసిన వై.పుల్లయ్య సేవలు మరువలేనివని, ఆయురారోగ్యాలతో ఉం డాలని జిల్లా సమా చార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య తదితర సమాచార శాఖ అధికారులు పేర్కొన్నారు. తిరుపతి సమాచార శాఖలో ఎ.వి.సూపర్వైజర్‌గా పనిచేసిన పుల్లయ్య శనివారం పదవీ విరమణ చేసిన సందర్భంగా కలెక్టరేట్ లోని సమాచార పౌర సం బంధాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో తిరుపతి జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య మాట్లాడుతూ నేడు పదవీ విరమణ చేసిన ఎ.వి సూపర్వైజర్ పుల్లయ్య సమాచార శాఖలో ఎనలేని సేవలు చేశారని తెలిపారు. సుమారు 39 సంవత్సరాలు సుదీర్ఘం గా సమాచార శాఖలో పనిచేసిన ఆయన ముందు చూపుతో అధికారి అప్పజెప్పిన పనుల ను సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించే వారని కొనియాడారు. పదవీ విరమణ చేసిన ఏవి సూపర్వైజర్ పుల్లయ్య మాట్లాడుతూ తాను 1985 అక్టోబర్ 25వ తారీఖున సినీ ఆపరేటర్‌గా ప్రభుత్వ ఉద్యోగంలో చేరానని అప్పటినుండి తన విధులను అధికారులు చెప్పిన విధంగా వారి సూచనలు పాటిస్తూ తన వృత్తి ధర్మాన్ని చేశానని తెలిపారు. అధికారులు, సిబ్బంది అందరి సహకారంతో తాను సమాచార శాఖలో 39సంవత్సరాల 7 మాసములు సర్వీ సులో సంతృప్తికరంగా విధులు నిర్వహిం చడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన అధికారులకు, సిబ్బంది అందరికీ కృతజ్ఞ తలు తెలియజేశారు. అనంతరం సమాచార శాఖ అధికారులు, సిబ్బంది, పుల్లయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పిఆర్ఓ ఈశ్వరమ్మ, ఎపిఆర్ఓ గోపి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చలువ పందిళ్లతో నీడ

- ఎండ, వాన నుంచి రక్షణ

- భక్తుల అవసరాలకే ప్రాధాన్యం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: భానుడి ప్రతాపానికి వేసవి ఎండలు మండిపోయాయి. రోహిణి కార్తి వచ్చేసింది. ఇక ఈ ఎండల వేడికి రోళ్లు పగులుతాయని అందరూ అనుకున్నారు. ఈ నేపథ్యంలో వేసవి సెలవు దృష్ట్యా శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి భక్తుల తాకిడి తొలి రోజుల కంటే కూడా పెరిగింది. రోజు రోజుకు ఆ రద్దీ అధికమవుతూ వస్తోంది. దీంతో ఎండ వేడిమి నుంచి రక్షణ కోసం ఇది వరకు రోడ్డుపై చలువ పట్టలు వేశారు. తర్వాత కూల్ పెయింటింగ్ కూడా అమర్చారు. కాళ్లు కాలకుండా ఉండడానికి మాత్రం సౌకర్యవంతంగా ఉనింది. ఎండ వేడిమి నుంచి రక్షణ కోసం ఆ దారి వెంట చలువ పందిరి వేశారు. భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యమిస్తూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేసిన ఈ ప్రతిపాదనను ఈవో బాపిరెడ్డి అమలు చేశారు. చకచకా చలువ పందిరి ఏర్పాటు పనులు జరిగిపోయాయి. భక్తులకు ఈ చలువ పందిరితో ఎండ నుంచి నీడ, కింద రోడ్డుపై కాళ్లు కాలకుండా పట్టలు, కూల్ పెయింటింగ్ సౌకర్యవంతంగా మారింది. కొన్ని రోజులుకు వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులు, ఈ సారి ఈశాన్య రుతుపవనాలు ముందుగా పలకరించడం వంటి పరిమణాలతో వరుణ దేవుడు కరుణించాడు. వేసవి ఎండలతో తల్లడిల్లిపోయిన జనానానికి ఉపసమనాన్ని కలిగించారు. అలాగే శ్రీకాళ హస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని నింపింది. ఇది వరకు విడిది చేసిన అద్దెగదులు, వాహనాల పార్కింగ్ స్థలాల నుంచి చెప్పులు లేకుండా ఆలయానికి వచ్చే సమయంలో రోడ్డుపై కాళ్లు కాలిపోయి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఈ సమస్య ప్రధానంగా ఆలయంలోకి ప్రవేశించే నాలుగో గేటు ద్వారమైన గాలిగోపురం, మూడో గేటు ద్వారమైన తిరుమంజన గాలిగోపురం, రెండో గేటు ద్వారమైన శివయ్య గోపుర మార్గాల వద్ద ఉండేది. ఇది గుర్తించిన ఎమ్మెల్యే రోడ్డుపై కాళ్లు కాలకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ మేరకు ఆలయ అధికారులు రోడ్డుపై చలువ పట్టలు పరచి, కూల్ పెయింటింగ్ వేశారు. ఇది కొంత ఉపసమనంగా ఉన్నా నీడ కరువైంది. దీంతో మళ్లీ ఈ మార్గం గుండా చలువ పందిరి ఏర్పాటు చేశారు. దీంతో భక్తులకు సౌకర్యంగా మారింది. ఈ పరిస్థితుల్లో రోహిణి కార్తె రావడంతో మండే ఎండలకు పందిరి భక్తులకు రక్షణగా మారుతుందని అనుకున్నారు. కానీ ఎప్పుడూ ఆలస్యంగా వచ్చే ఈశాన్య రుతు పవనాలు ఈసారి అనుకున్న సమయం కంటే కూడా ముందు గానే పలకరించాయి. దీంతో వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో విస్తారంగా వర్షాలు కురిసాయి. ఫలితంగా రోహిణి కార్తె ప్రభావం బలహీనపడి ఎండలు తగ్గాయి. కానీ వేసిన చలువ పందిరి మాత్రం ప్రస్తుత సాధారణ ఎండలకు, అడపా దడపా కురుస్తున్న వర్షాలకు నీడనిస్తూ రక్షణగా మారాయి. మరోపక్క ఈ పందిలో వాహనాలు పార్కింగ్ చేయకుండా ఆలయ హోంగార్డులు ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ నిర్వహిస్తూ పర్యవేక్షిస్తున్నారు. ఒక అవసరంతో వేసిన పందిరి రెండు అవసరాలకు సౌకర్యం కలిగిస్తోంది. ఎండకు, వానకు ఉపయోగకరంగా మారింది. మంచి సంకల్పంతో చేసే ఏ పని కూడా అన్నింటికి ఉపయోగంగా ఉంటుందనేందుకు నిదర్శ నంగా నిలుస్తోంది. భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం కల్పిస్తూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆలయ ఈవో బాపి రెడ్డి తీసుకున్న చర్యలు ఇప్పుడు అటు ముక్కంటి భక్తుల నుండి ఇటు స్థానిక ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటోంది.

శేష జీవితం ప్రశాంతంగా గడపండి

ఎఫ్‌బీఓ కోదండన్ పదవీ విరమణ సమావేశంలో టాస్క్ ఫోర్సు ఎస్పీ.పీ.శ్రీనివాస్

విశాలాంధ్ర - తిరుపతి : టాస్క్ ఫోర్సులో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ శనివారం పదవీ విరమణ పొందిన సి.కోదండన్ కు ఘనంగా టాస్క్ ఫోర్సు అధికారులు వీడ్కోలు పలికారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆయనకు శాలువ కప్పి, మెమెంటోను అందజేశారు. తరువాత మాట్లాడుతూ గతంలో అటవీ శాఖలో విధులు నిర్వర్తించిన కోదండన్, టాస్క్ ఫోర్సు ప్రారంభించినప్పటి నుంచి టాస్క్ ఫోర్సులో విధులు నిర్వహించి, శనివారం పదవీ విరమణ పొందారని తెలిపారు. ఆయన శేష జీవితం ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎఫ్ శ్రీనివాస్, సీఐ సురేష్ కుమార్, అడ్మిన్ ఆఫీసర్ పాపారావు, ఏఏఓ లోకనాథం, ఆర్ఎస్ఐ వినోద్ కుమార్, ఎఫ్ఆర్ఓలు మురళీ కృష్ణ, ప్రేమ ఇతర సహోద్యోగులు పాల్గొని, అభినందనలు తెలిపారు.

గూడూరు ఇంచార్జ్ సబ్ కలెక్టర్‌గా భాను ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు డివిజన్ ఇంచార్జ్ కలెక్టర్ కాళహస్తి రెవెన్యూ డివిజన్ అధికారి కె.భాను ప్రకాష్ రెడ్డి శనివారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీక రించారు. ప్రస్తుత సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా జూన్ 21 వరకు సెలవు పై వెళ్లారు.దీంతో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ .. భాను ప్రకాష్ రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఘనంగా జ్ఞానానంద వార్షికోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జ్ఞానానంద కల్చరల్ ట్రస్ట్ తిరుపతి బిగ్గెస్ట్ కల్చరల్ కార్నివాల్ ఛాలెంజ్ పేరుట భగవద్గీత, వైద్య సంగీతం, నాట్యం క్లాసికల్ అన్ని విభాగాల్లో 3 నుంచి 18 సంవత్సరాల వయసులలో నాలుగు కేటగిరీలో పోటీలు నిర్వహించారు. ప్రతి ఒక్కరికి పార్టీసిపేషన్ మెమొంటో సర్టిఫికెట్స్ బహుమతులు అందజేశారు. జ్ఞానానంద కల్చరల్ ట్రస్ట్ నిర్వాహకులు హిమ బిందు, పూర్ణచంద్రరావు, భగత్, సాయిసింధు, స్వరూపలక్ష్మి, రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకరాలు మీడియా సమావేశంలో మాట్లా డుతూ ఇలాంటి పోటీలు పిల్లల్లో స్టేజ్ ఫెర్ పోగొట్టి కాన్ఫిడెన్స్ ని పెంచుతాయని చెప్పారు. 120 విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మాలతీదేవి, అధ్యక్షులుగా హిమబిందు, ఉపాధ్యక్షులుగా హేమా వతి,సంగీతా నికిన్యాయ నిర్ణేతలుగా, నిత్యానికి శశికళ, విజయ్, ఆర్కేట్ తేజస్వి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేచే పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రామచంద్రాపురం మండలం సి.రామాపురం పంచాయతీలోని ఎస్టీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని శనివారం ప్రారంభించారు. సీ.రామాపురం పంచాయితీ ఎస్టీ కాలనీ ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే నాని ప్రజలను అప్యాయంగా పలకరించారు.కాలనీలో ఉన్న సమస్యలపై ప్రజలతో చర్చించి,వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు,చేతల ప్రభుత్వం అని ఎమ్మెల్యే నాని స్పష్టం చేశారు.నెల మొదటి తేదీన పింఛన్లు పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వ విధానమని,ఈసారి మొదటి తేదీ ఆదివారానికి వచ్చిందన్న కారణంగా మే 31ననే పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు .పెన్షన్ మంజూరులో ఎలాంటి వివక్ష లేకుండా,అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజల సమస్యలు తెలిసిన నాయకుడే చంద్రబాబు నాయుడు గారని, ఆయన నాయకత్వంలో ఎన్టీఆర్ భరోసా పథకం క్రమం తప్పకుండా అమలవుతోందన్నారు.చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని, కక్షపూరిత రాజకీయాలకు తావు ఉండదని ఎమ్మెల్యే నాని తెలిపారు.